క్లుప్తంగా

పీహెచ్‌డీ ప్రదానం


షాలిమ సుల్తానా

ప్రొద్దుటూరు : స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎం.షాలిమ సుల్తానాకు యోగివేమన యూనివర్సిటీ పీహెచ్‌డీ డిగ్రీ ప్రదానం చేసింది. ఈమె వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.నాగరాజు ఆధ్వర్యంలో 'న్యూటన్స్ లా ఆఫ్ గ్రావిటేషనల్ ఫోర్స్ బేస్డ్ మిషన్ లెర్నింగ్ టెక్నిక్స్ ఫర్ ఫేస్ డిటెక్షన్ అండ్ క్లాసిఫికేషన్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు పీహెచ్‌డీ పట్టాను పొందారు. ఈమె 8 పేపర్స్ ప్రచురించగా అందులో 4 స్కోపస్, 4 అంతర్జాతీయ జర్నల్స్, 2 సమావేశాలు నిర్వహించారు. షాలిమ సుల్తానాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.నాగరాజు, డీన్ ఆచార్య కేవీ రమణయ్య, కంప్యూటర్స్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రదీప్, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఎన్‌సీసీ విద్యార్థులతో సమావేశం

ప్రొద్దుటూరు క్రైం : ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో గురువారం రాత్రి మున్సిపల్ హాల్‌లో వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో పోలీసు, రెవెన్యూ, ఇతర ఉద్యోగులతోపాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పలు విద్యాసంస్థలకు చెందిన 250 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల రోజు చేయాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనల గురించి అధికారులు వివరించారు.

పోలీసు బలగాల కవాతు

టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజీవనగర్, స్వరాజ్‌నగర్, శ్రీనివాసనగర్, నోకియాసెంటర్, వాస్తు కాంప్లెక్స్, జిన్నా రోడ్డుల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ అబ్దుల్‌కరీం తెలిపారు.

ఇవే నా చివరి ఎన్నికలు



- యువతకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నా
- ప్రొద్దుటూరుకు మెడికల్ కాలేజీ, స్టేడియం మంజూరు చేయిస్తా
- అభివృద్ధి, సంక్షేమం, సేవనే నన్ను గెలిపిస్తాయి
- ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని కోరుతున్నా
- ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏ రకమైన అభివృద్ధి పనులు చేపడుతారు?

ప్రొద్దుటూరుకు తప్పనిసరిగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేయిస్తా. 25 నుంచి 40 ఎకరాల విస్తీర్ణంలో యువతతోపాటు క్రీడాకారుల కోసం స్టేడియం మంజూరు చేయిస్తా. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఆడిటోరియం నిర్మిస్తా. కొర్రపాడు రోడ్డును రూ.100 కోట్లతో నాలుగు లైన్లుగా మార్చి సెంట్రల్ లైటింగ్, డివైడర్లను నిర్మిస్తాం.

సాక్షి ఇంటర్వ్యూ

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మూడో మారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో తొలి మారు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ప్రతిపక్ష పాత్రను గట్టిగా పోషించారు. రెండో మారు అధికార పార్టీ ఎమ్మెల్యే కావడంతో ప్రొద్దుటూరు చరిత్రలో నిలిచిపోయే విధంగా భారీగా అభివృద్ధి పనులు చేపట్టారు. మరోసారి ఎన్నికలకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన 'సాక్షి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు.

■ **మీ విజయానికి దోహదపడే అంశాలు?**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా అత్యంత శక్తివంతమైనదిగా, ప్రజాభిమానంతో నిండి ఉంది. పేదల గుండెల్లో గూడుకట్టుకుని ఉంది. జగనన్న పాలనలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించాం. అదే మా విజయానికి ఊపిరి అవుతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషితో ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. వందల కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలను నిర్మించడంతోపాటు ప్రొద్దుటూరు మున్సిపాలిటీని ఆధునికీకరించాం. రూ.150 కోట్లతో అమృత్ పథకాన్ని పూర్తి చేసి ప్రజలకు తాగునీరు ఇవ్వడాన్ని ఘన విజయంగా భావిస్తున్నాం. శ్రీశైలం డ్యాం ఎండితేనే ప్రొద్దుటూరుకు నీటి సమస్య ఉత్పన్నమవుతుంది. నేను ఉన్నా లేకపోయినా ప్రతి నీటి బొట్టులో రాచమల్లు బతికే ఉంటాడు. మన బడి నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, డ్రైనేజీ కాలువల ఆధునికీకరణ, రోడ్ల విస్తరణ లాంటి మౌలిక వసతులు కల్పించాం. ఈ కారణంగానే నేను ప్రజలకు మేలు జరిగింటేనే ఓటు వేయాలని ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నా.

■ **మీరు దాన ధర్మాలు చేయడానికి ప్రధాన కారణం ఏమిటి?**

నేను 15 ఏళ్ల వయసు వచ్చే వరకు పస్తులతో గడిపిన రోజులు ఉన్నాయి. నాకు ఆకలి విలువ తెలుసు. కులం, మతాలకు ప్రాధాన్యత లేదు. ఆకలి అందరికీ సమానమే. ముందుగా ఎవరైనా నా గడప తొక్కి ఆకలి అని అడిగితే ఆరు నెలలపాటు బియ్యం, కందిపప్పు వారి ఇంటికే చేరవేశాను. మనిషి ప్రాణం అత్యంత విలువైనది. ఎంతో మంది వైద్యానికి ఆర్థిక సాయం చేయడంతోపాటు స్వయంగా ఆస్పత్రిలో చేర్పించి వైద్యులతో మాట్లాడి వైద్యం చేయించా. నా గడప తొక్కిన ఎవరినీ ఉత్త చేతులతో పంపలేదు.

■ **మీ విజయ సోపానాలు ఏమిటి?**

జగనన్న ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మానవతా హృదయంతో నేను చేసిన సాయం ఈ మూడు అంశాలు నా విజయానికి సోపానాలు. వాటిని పార్టీ కార్యకర్తలు ఓటు రూపంలో మలచి నన్ను విజయతీరానికి చేర్చుతారు.

■ **వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకపోవడానికి కారణం ఏమిటి?**

నా వయసు ప్రస్తుతం 57 ఏళ్లు. వచ్చే ఎన్నికల నాటికి 62 ఏళ్లు పూర్తవుతాయి. ప్రభుత్వ ఉద్యోగులకు ఇది రిటైర్మెంట్ వయసు. మా కంటే యువకులు బాగా సేవ చేస్తారనేది నా నమ్మకం. వారికి స్వార్థం ఉండదు. నేటి పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం బాగా ఉంటుంది. మెదడు చురుగ్గా పని చేస్తుంది. అలాంటి వారికి అనుభవం తోడైతే బాగా రాణించగలరు. నా సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి కుమారుడు యువకుడైన రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఈ ఎన్నికల్లో చురుగ్గా పని చేస్తున్నారు. నాకు ఇవే చివరి ఎన్నికలు. నేను విజయం సాధిస్తాను. పాత నీరు పక్కకు పోవాలి.. కొత్త నీరు రావాలి. నా గురువు వరదరాజులరెడ్డి ఓటమితో రాజకీయాలకు గుడ్‌బై చెబుతాడు.

■ **ప్రచారం ఏవిధంగా సాగుతోంది?**

ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎక్కడికి ప్రచారానికి వెళ్లినా జగనన్నకే మా ఓటు అని చెబుతున్నారు. ఏ ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలను మంజూరు చేయలేదు. దేశంలోనే ఇలాంటి పథకాలు ఎక్కడా లేవు.

■ **మేలు చేసి ఉంటేనే ఓటు వేయాలని ధైర్యంగా అడగడానికి గల కారణం?**

జగనన్న ప్రభుత్వంలో దాదాపు 90 శాతం మందికీ సంక్షేమ పథకాలు అందాయి. అదే తరహాలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది. నేను చేసిన సహాయం ఈ మూడింటిని దృష్టిలో ఉంచుకుని మా వల్ల మేలు జరిగి ఉంటేనే ఓటు వేయాలని కోరుతున్నా.

■ **కరోనాలో ఎలాంటి సేవ చేశారు?**

రాష్ట్రంలోనే ప్రొద్దుటూరులో ఎక్కువగా, మొదటగా కరోనా కేసులు నమోదయ్యాయి. ఆ సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టిన మనుషులు మాత్రమే సేవ చేశారు. ధైర్యంగా అన్ని వీధులకు తిరిగి శానిటైజేషన్, క్వారంటైన్ సెంటర్లను ఏర్పాటు చేయించాం. అవసరమైన వారికి బెడ్లు ఏర్పాటు చేసి ఆక్సిజన్ సరఫరా చేశాం. ప్రజలను చైతన్య పరిచి సేవ చేశాం. ప్రతి రోజు రెవెన్యూ, పోలీసులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించారు. రూ.2.50 కోట్లతో రంజాన్ తోఫా, రూ.80 లక్షలతో క్రిస్మస్ కానుకలను అందించాం. ఇతర పార్టీల నేతలు ఇంటిలో ఉన్నా మా పార్టీ నాయకులు, కార్యకర్తలే రోడ్డుపైకి వచ్చి సేవ చేశారు. ఆ సందర్భంగా నాకు కరోనా సోకి 40 రోజులపాటు చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నా. మీ భర్త బతికే అవకాశాలు తక్కువ అని నా సతీమణి రమాదేవికి వైద్యులు తెలిపారు. ఈశ్వరేచ్ఛ, ప్రజల ఆశీర్వాదంతో నేను పునర్జీవం పొందాను. కరోనా సమయంలో టీడీపీ జెండా కనిపించ లేదు. ఆ పార్టీ నాయకులు, కార్యక్తలు ఇంటికే పరిమితం అయ్యారు. ప్రజల్లోకి వచ్చి సేవ చేయలేదు.

టీడీపీ అభ్యర్థిని ఎలా ఎదుర్కొబోతున్నారు?

నా రాజకీయ గురువు అయిన టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి గత పదేళ్లుగా ప్రజల్లో లేరు. జవసత్వాలు ఉడిగిన ఆయన ఇతరులకు అవకాశం ఇవ్వకుండా పదవీ కాంక్షతో మళ్లీ పోటీకి దిగారు. గతంలో ఓ మారు ఆయనను ఓడించా. ఆయనకు జాలి, కరుణ, దయ ఏమాత్రం లేదు. కర్కశత్వం, విధ్వంసం మాత్రమే ఆయనకు తెలుసు.

హుండీ ఆదాయం లెక్కింపు

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో గురువారం హుండీల ఆదాయం లెక్కించారు. రూ. 18,36,161 నగదు, 10 గ్రాముల బంగారం, 186 గ్రాముల వెండి వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ ఈశ్వరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు సూపరింటెండెంట్ తిరుమలరెడ్డి, ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, పూర్వపు మఠాధిపతుల కుమారులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి


మాట్లాడుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ

ప్రొద్దుటూరు కల్చరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏపీ ఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తోందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పదేళ్ల పాలనలో మాదిగల డిమాండ్‌లను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మాదిగల ఓట్ల కోసం తిరిగి ఎస్సీ వర్గీకరణను తెరమీదకు తెచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయని, 41 సీఆర్‌పీ ద్వారా ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగారుస్తోందన్నారు. మళ్లీ ఆ ప్రభుత్వం వస్తే మణిపూర్‌లో జరిగిన సంఘటనలు చాలా రాష్ట్రాల్లో పునరావృతం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని, దానిని కూడా మార్చాలని చూస్తోందని తెలిపారు. బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకు ఓటు వేయకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో డప్పు చర్మకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాలలక్ష్మయ్య మాదిగ, నాయకులు శివరాం మాదిగ, తిరుమలయ్య, మహోహర్ మాదిగ, బాలయ్య, నరసింహులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి


ప్రొద్దుటూరు : ఓట్లు అభ్యర్థిస్తున్న రాచమల్లు రాఘవేంద్రారెడ్డి


రాజుపాలెం : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న రాజారాంరెడ్డి


రాజుపాలెం : రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

రాజుపాళెం : ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో ఆయన గురువారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. కొర్రపాడులో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు.. ఎమ్మెల్యే కొర్రపాడుకు రాగానే స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారిలో ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కొర్రపాడు గ్రామానికి తాగునీరు ఇచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని, వరదరాజులరెడ్డి కాదని తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణరెడ్డి ఈ గ్రామానికి ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు. త్వరలో గ్రామానికి రూ.80 లక్షలతో తాగునీటిని అందిస్తామన్నారు. అలాగే తన సొంత నిధులతో రెండు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వెలవలికి వెళ్లే రహదారి, దళితవాడ మీదుగా బీసీ కాలనీ వరకు రోడ్ షో నిర్వహించారు. దస్తగిరి స్వామి దర్గాలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో రెండో వైస్ ఎంపీపీ సుబ్బరత్నమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాణ వెంకటకొండారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ముడియం సుబ్బారెడ్డి, భూపాల్‌రెడ్డి, కమాల్ బాషా, శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, బుడేన్, కంబగిరి, సుబ్బరాయుడు, ఆల్‌ఫ్రడ్, మురళీ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ఈ నెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, సర్పంచ్ రేణుకమ్మ కిరణ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుభాషిణి కోరారు. రాజుపాళెం మండలంలోని వెలవలి, తొండలదిన్నె, వెంగళాయపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంగా జగనన్నను గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని చెప్పారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొండారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, సహదేవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహేష్‌రెడ్డి, సారథి రెడ్డి, అమరనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో ప్రచారం

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి పార్టీని మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తొలి తెలుగు శాసనాన్ని భద్రపరచండి


కలమల్లలోని తొలి తెలుగు శాసనం

ఎర్రగుంట్ల : జిల్లాలో లభ్యమైన తొలి తెలుగు శాసనాన్ని భద్రపరచాలని ప్రజలు కోరుతున్నారు. ఎర్రగుంట్ల మండల పరిధి కలమల్ల గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో తొలి తెలుగు శాసనం ఉంది. ఈ శాసనం వల్ల కలమల్ల గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. క్రీ.శ 575లో రేనాటి చోళరాజు ధనుంజయశర్మ వేయించిన తొలి తెలుగు శాసనం ఉండటం వల్ల మా గ్రామానికి ఘనమైన చరిత్ర లభించిందని ఆ గ్రామస్తులు తెలిపారు. ఈ శాసనాన్ని 1904లో మద్రాసు శాసన పరిశోధన విభాగం వారు గుర్తించారు. ఆచార్య నీలకంఠశాస్త్రి, ఎం.వెంకటరామయ్య 1947–48లో పరిశీలించి ప్రచురణలోకి తెచ్చారు. ప్రాచీన లిపి ఆధారంగా ప్రప్రథమ తెలుగు శాసనంగా భారతీయ పురావస్తు శాఖ అంగీకరించింది. ఇంతటి మహోన్నతమైన చరిత్ర కల్గిన తొలి తెలుగు శిలా శాసనం విశిష్టతను భావి తరాలకు తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐదవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో కూడా ప్రచురించింది. కావున ఇంతటి గొప్ప చరిత్ర కల్గిన శాసనాన్ని అందరూ తిలకించే విధంగా తమ గ్రామంలోని దేవాలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు పేర్కొన్నారు. మినీ మ్యూజియం ఏర్పాటు చేసి శాసనం భద్రపరచాలని వారు కోరారు.

విజయం కోసం సమష్టిగా కృషి చేయాలి


నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక గోకుల్ నగర్‌లోని గంగిరెడ్డి మాధవరెడ్డి ఇంటిలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసినప్పుడే ఎన్నికల్లో ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఉండేల గురివిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, వెలవలి నారాయణరెడ్డి, కొర్రపాడు సూర్యనారాయణరెడ్డి, శౌరి సుభాష్‌రెడ్డి, వరికూటి ఓబుళరెడ్డి, బంకా లక్ష్మిరెడ్డి, కాకర్ల నాగేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 30 కుటుంబాల చేరిక


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన పెద్దపసుపల వాసులు

జమ్మలమడుగు : పెద్దముడియం మండల పరిధి పెద్దపసుపల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు గురువారం మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సమక్షంలో చేరారు. సుబ్బరాయుడు, రామసుబ్బయ్యలతోపాటు మరో 15 మందికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోట గ్రామంలో రమణ తన అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు.

జగనన్నతోనే జనరంజక పాలన


పెద్దముడియం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న రమణారెడ్డి


ఎర్రగుంట్ల : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

పెద్దముడియం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే జనరంజక పాలన సాధ్యమని మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి తెలిపారు. ఆయన వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ అగస్త్యస్ రాజుతో కలిసి గురువారం పెద్దపసుపుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పద్మనాభరెడ్డి, సర్వేష్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, భీమిరెడ్డి చెన్నారెడ్డి, ఆలీబాబా, విశ్వనాథరెడ్డి, టి.రఘునాథరెడ్డి, అహ్మద్ బాషా, రాఘవ రెడ్డి, పోచ్చిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ గెలిస్తే పథకాలు కొనసాగింపు

జమ్మలమడుగు : పట్టణంలోని లక్ష్మీనగర్‌లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే. వైఎస్సార్‌సీపీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఎర్రగుంట్ల : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి కోరారు. మండల పరిధిలోని పి.వెంకటాపురం, మాలెపాడు గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన ప్రగతి పథంలో సాగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికాభివృద్ధి చెందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, రెండు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ముద్దనూరు : ఈ నెల13న జరిగే సాధారణ ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, గంగాధర్‌రెడ్డి, సోమేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మహేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గంగాధర్, పుల్లయ్య, రామసుబ్బన్న, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు చేరిక

మండలంలోని బొందలకుంట గ్రామంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి పలు కుటుంబాలు చేరాయి. గ్రామానికి చెందిన తాటి సుబ్బయ్య, కిట్టయ్య, మురళి తదితరులు పార్టీలో చేరారు. మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


ముద్దనూరు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి


జమ్మలమడుగు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సూర్యనారాయణరెడ్డి

బ్రోచర్ ఆవిష్కరణ

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలు, కోర్సుల వివరాలకు సంబంధించిన బ్రోచర్‌ను ప్రిన్సిపాల్ డా. వి. సలీంబాషా, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చన్నారు. కళాశాలలో ఉన్న కోర్సులను వివరించారు. ప్రవేశాలకు సంబంధించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వేగవంతం చేయాలి

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో చేట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్యసాయిప్రవీణ్‌చంద్ ఆదేశించారు. గురువారం ఉదయం డీఎస్ఏ మైదానంలో నిర్మాణంలో ఉన్న స్టేడియం గ్యాలరీ, స్కేటింగ్ రింక్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న హాకీ టర్ఫ్‌కోర్టుకు సంబంధించి అవసరమైన మేర డ్రైయిన్ ఏర్పాటుకు సూచనలు ఇచ్చారు. ఆధునీకరించిన ఇండోర్ స్టేడియంను ఆయన పరిశీలించారు. మే నెలాఖరులోపు స్కేటింగ్ రింక్‌ను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజా సంక్షేమానికి కృషి


మాట్లాడుతున్న ఈఎల్‌వీ సురేష్‌బాబు

ప్రొద్దుటూరు కల్చరల్ : తనను గెలిపిస్తే ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని ప్రొద్దుటూరు నియోజకవర్గ జాతీయ చేనేత ఐక్యవేదిక ఎమ్మెల్యే అభ్యర్థి ఈఎల్‌వీ సురేష్‌బాబు తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన మేనిఫెస్టో గురించి వివరించారు. ప్రజలు తనకు ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ప్రొద్దుటూరు అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



అట్లూరు ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

అట్లూరు : మండలంలోని మాడపూరు సచివాలయం పరిధిలో గురువారం 7 గురు వలంటీర్లు రాజీనామా చేశారు. పి.సుధ, ఎం.సుబ్బయ్య, టి.శివశంకర్, టి.మేరీ, ఎం.మల్లేశ్వరి, కె.చంద్ర, య.నరసయ్యలు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ అమానుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్ల ఉద్యోగం కంటే తమకు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడమే ఆశయమని, అందుకోసమే రాజీనామా చేశామని ప్రకటించారు.

హుండీ ఆదాయం రూ. 18.36 లక్షలు



హుండీలను లెక్కిస్తున్న భక్తులు

బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో గురువారం భక్తులు హుండీలలో వేసిన కానుకలను దేవస్థానం ఆవరణంలో లెక్కించగా రూ. 18,36,161 నగదు, 10గ్రాములు బంగారం, 186 గ్రాములు వెండి వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ ఈశ్వరాచారి తెలిపారు. ఈకార్యక్రమంలో కర్నూల్ సూపర్‌డెంట్ తిరుమలరెడ్డి, పిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ, పూర్వపు మఠాధిపతుల కుమారులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బద్వేలు.. అభివృద్ధిలో పరుగులు

- నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ
- ఆర్డీఓ కార్యాలయం, సీనియర్ సివిల్ కోర్టు మంజూరు
- మారిన గ్రామాల రూపురేఖలు
- ఆదర్శంగా నిలిచిన బద్వేలు మండలం



లక్ష్మీపాలెం గ్రామ సచివాలయ సముదాయం



బద్వేలు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ భవనం

బద్వేలు అర్బన్ : సరిగ్గా ఐదేళ్ల కిందటి వరకు ఎటువంటి అభివృద్ధికి నోచుకోని బద్వేలు మండలం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పథంలో పయనిస్తోంది. పట్టణాలు గ్రామాలు అనే వివక్ష లేకుండా అభివృద్ధిలో పరుగులు పెట్టించారు. మహాత్ముడి కలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు అడుగులు వేస్తున్నాయి. ఇంటి ముంగిటే అన్ని సౌకర్యాలు సమకూరుతున్నాయి. విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాడు–నేడు ద్వారా సర్కారు బడులు, ప్రభుత్వాసుపత్రులను కార్పొరేట్ తరహాలో తీర్చిదిద్దారు.

మారిన పాఠశాలల రూపురేఖలు

మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయి. కార్పొరేట్ స్థాయికి తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన వసతులు సమకూరాయి. సుమారు 62 పాఠశాలల్లో రూ.18 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. అలాగే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.2.38 కోట్ల వ్యయంతో బాలికల కళాశాల భవనం నిర్మాణ పనులు చేపట్టగా తుది దశకు చేరుకున్నాయి.

ప్రగతి పథంలో పల్లెలు

గత ప్రభుత్వ హయాంలో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పరుగులు తీయాల్సి వచ్చేది. అయితే రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసి చూపారు. మండల పరిధిలోని పది పంచాయతీల్లో 9 గ్రామ సచివాలయాల భవనాలు రూ.3.60 కోట్లతో నిర్మించారు. అలాగే 9 రైతుభరోసా కేంద్రాలు రూ.1.96 కోట్లతో, 6 విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు రూ.1.05 కోట్లతో నిర్మించారు.

ఆధ్యాత్మిక పరిమళాలు

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న బద్వేలు నియోజకవర్గానికి ఆధ్యాత్మిక పరిమళాలు కూడా తోడయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలోని పురాతన ఆదిచెన్నకేశవస్వామి ఆలయాన్ని రూ.కోటి వ్యయంతో అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే మండల పరిధిలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రూ.64 లక్షలతో అభివృద్ధి చేశారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలోని, మండల పరిధిలోని పలు గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలకు టీటీడీ గ్రాంట్ నిధులు మంజూరు చేయించారు.

బద్వేలుకు రెవెన్యూ డివిజన్ హోదా

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2021 జూలై 9న బద్వేలుకు రెవెన్యూ డివిజన్ హోదా కల్పించారు. అంతేకాకుండా రెవెన్యూ డివిజన్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేశారు. దీంతో రెవెన్యూపరమైన సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునే అవకాశం నియోజకవర్గ ప్రజలకు కలిగింది. ఇదే సమయంలో గతంలో రాజంపేటలో ఉన్న పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయాన్ని కూడా బద్వేలులో ఏర్పాటు చేశారు. అలాగే ఎన్నో ఏళ్లుగా వివిధ రకాల కోర్టుపరమైన సమస్యల కోసం రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెళ్లాల్సి వచ్చేది. ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బద్వేలు కేంద్రంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు చేయడంతో పాటు రూ.25 కోట్లు కోర్టు భవన నిర్మాణానికి మంజూరు చేశారు.



ఆదిచెన్నకేశవస్వామి ఆలయం



నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాల భవనం



సుందరంగా రూపుదిద్దుకున్న శివాలయం రోడ్డు

వైఎస్సార్ సీపీలో చేరికల జోరు

ఖాజీపేట : ఖాజీపేట మండలం చెమ్ముళ్లపల్లె పంచాయితీలోని బాలానగర్‌కు చెందిన 40 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి మేనల్లుడు పాలగిరి అశ్వన్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీకి చెందిన డీకాల రాజా, పాన్నోలు ఆనంద్‌రావు, మద్దూరు లక్ష్మయ్య, ఊసుపల్లె రామచంద్ర, మద్దూరు ఓబులేసు, ఈరి రోశయ్య, పృథ్వీరాజ్, రోహిత్, విజయ్, నవీన్, నిర్మల, కొండమ్మతోపాటు 40 కుటుంబాలకు చెందిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గురురెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 30 కుటుంబాలు చేరిక

బి.కోడూరు :మండలంలోని ఐత్రంపేట పంచాయతీ పరిధిలోని దంతెలపల్లె ఓసీకాలనీ, ఎస్సీ కాలనీలకు చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకులు పిచ్చిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరాయి. చాటకొండు చిన్నదానం, చాటకొండు శ్రీను, చాటకొండు ఆనందరావు, చాటకొండు సోమదాస్, చాటకొండు సుమన్, చాటకొండు రాహుల్, మానం ఆనందరావు, మానం చెన్నయ్య, టి.దుగ్గిరెడ్డి, టి.ఆదికేశవరెడ్డి, టి.అశోక్‌రెడ్డితో పాటు మరో 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రామలక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



చెమ్ముళ్లపల్లెలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో అశ్వన్‌కుమార్‌రెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గడపకూ లబ్ధి



బద్వేలు అర్బన్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బి.కోడూరు : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఆదిత్యరెడ్డి

బద్వేలు అర్బన్ : వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని తిరువెంగళాపురం పంచాయతీలోని ఎత్తిరాజుపల్లె, గాండ్లతిమ్మాయపల్లె, శ్రీరామ్‌నగర్, రాఘవరెడ్డిపేట, పుట్టాయపల్లె పంచాయతీలోని గొడుగునూరు ఎస్సీకాలనీ, మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులోని గుంతపల్లె గ్రామంలో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాయమాటలు, ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను అమలు చేశారని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు జయరామిరెడ్డి, నరసింహయాదవ్, కృష్ణారెడ్డి, కుప్పాలరమణ, శ్రీనివాసరెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు చెన్నయ్య, చెన్నకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

బి.కోడూరు :పేద ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అహర్నిశలు కృషి చేసిన సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని దంతెలపల్లె, దంతెలపల్లె ఎస్సీకాలనీ, విజయనగర్ బీసీకాలనీ, విజయనగర్ ఎస్సీకాలనీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే నెరవేరుస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రామలక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

మండలంలోని పాయలకుంట్ల, మాధవరాయునిపల్లె, రామచంద్రాపురం గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరువిశ్వనాథరెడ్డి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు.సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ దావీదు, ఎంపీటీసీ రామకోటి, దుగ్గిరెడ్డి, వై.రమణారెడ్డి, వై.చలపతిరెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

కలసపాడు : ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభించిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని శంఖవరం, చింతలపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు–నాడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చి సాంకేతికతో కూడిన విద్యను జగనన్న అందిస్తున్నారని ప్రశంసించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పోకల మల్లికార్జునరెడ్డి, పోకల రామకృష్ణారెడ్డి, వావిళ్ల ప్రభంజన్‌కుమార్, దేశాయిచరణ్‌రెడ్డి, బి.బాలఅంకిరెడ్డి, కొండాదామోదర్‌రెడ్డి, జి.పెద్దిరెడ్డి, ఎస్.రమేష్‌కుమార్, నాగూర్‌షరీఫ్ పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

బద్వేలు అర్బన్ : అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీలోని తిప్పనపల్లె, తిప్పనపల్లె ఎస్సీకాలనీ, వడ్డెపాలెం, తెలగాపురం గ్రామాల్లో సర్పంచ్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీ సుజాత, బి.గోపాల్‌రెడ్డి, జయసుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

పోరుమామిళ్ల: ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి పోరుమామిళ్ల శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ కల్యాణ మండపములో కట్టమూరి శిరీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఆర్యవైశ్యులతో ఆత్మీయసమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. బద్వేలు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పీఆర్‌ఆర్‌డీ సలహాదారు నాగార్జునరెడ్డి, బూతు కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు నారాయణ, పెసల సుబ్బారావు, దర్శి కృష్ణమూర్తి, గణేష్, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం బాషా, బద్వేలు మునిసిపల్ వైస్ చైర్మన్ సాయికృష్ణ పాల్గొన్నారు. గురువారం మండలంలోని అక్కలరెడ్డిపల్లె, కృపానగర్, నాగలకుంట్లల్లో ఎమ్మెల్సీ ప్రచారం నిర్వహించారు.

ఆల్ఫోన్సమ్మ ఆధ్వర్యంలో ప్రచారం

రంగసముద్రం పంచాయతీ గిరినగర్ కాలనీలో బుధవారం రాత్రి విశ్రాంత ఉపాధ్యాయురాలు పి. ఆల్ఫోన్సమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఉపసర్పంచ్ రుద్రవరం ప్రసాద్, యువజన విభాగనేత గిరిప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

కలసపాడు : ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ, ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని లింగారెడ్డిపల్లె గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బి.నారాయణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎస్.రమేష్ కుమార్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మేమంతా మీ వెంటే

అట్లూరు : మండల పరిధిలోని కోనరాజుపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మీ వెంటే మేముంటామని గురువారం ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డికి భరోసా ఇచ్చారు. ఇటీవల కోనరాజుపల్లె గ్రామంలో ఒక కుటుంబం టీడీపీలో చేరితే కొన్ని పత్రికల్లో, చానళ్లలో వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరినట్లు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. డీఎల్‌డీపీ చైర్మన్ రొండామాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజవోలు సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు ఆర్.వి.సుబ్బారెడ్డి, శ్యామలమ్మ, శ్రీనివాసులరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివచంద్రారెడ్డి, మద్దికమునిరెడ్డి, రాజవోలు వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



బి.కోడూరు : మాధవరాయునిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న విశ్వనాథరెడ్డి



కలసపాడు : లింగారెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్ జగన్‌తోనే అందరి సంక్షేమం సాధ్యం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మైదుకూరు : మిట్టమానుపల్లె గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల వారి సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని మిట్టమానుపల్లె, కేశవాపురం, ఎస్సీ కాలనీ(మాదిగ), ఎస్సీ కాలనీ (మాల)ల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వైఎస్సార్‌సీపీ గుర్తు ఫ్యాన్‌కు ఓటేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పరిపాలనలో ఎన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ పెనుమార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. చంద్రబాబుకు ఓటు వేసి మరోసారి మోసపోవద్దని పిలుపునిచ్చారు. సింగిల్ విండో చైర్మన్ మూలే సుధాకర్‌రెడ్డి, వనిపెంట ఎంపీటీసీ ఇర్షాద్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టు శేషు, మూలే సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న విజయం ఖాయం

ఖాజీపేట : అందరి సంక్షేమం కోసం పాటుపడిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం బి.కొత్తపల్లె పంచాయితీలో ప్రచారం చేశారు. ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను ఆదరించండి

దువ్వూరు : పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోడలు శెట్టిపల్లె కవితారెడ్డి కోరారు. గురువారం దువ్వూరు మండలంలోని పెద్దజొన్నవరం గ్రామంలో శెట్టిపల్లె కవితా రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కవితారెడ్డిని కానాల భాగ్యలక్ష్మి సన్మానించారు. కార్యక్రమంలో కానాల భాగ్యలక్ష్మి, కానాల సంగీత రెడ్డి, కానాల విజయ, లక్ష్మీదేవి, భరణి రెడ్డి, కానాల జగదీశ్వరరెడ్డి, చంద్రహాస్ రెడ్డి, జిల్లెల్ల గోవిందరెడ్డి, సర్పంచ్ మరియమ్మ, ఉప సర్పంచ్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ముమ్మర ప్రచారం

మైదుకూరు : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులు గురువారం మైదుకూరులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 13, 14 వార్డుల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. నమూనా ఈవీఎంలను ఓటర్లకు చూపించి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు మాబుచాన్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగిరి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, వార్డు ఇన్‌చార్జి ఖాదర్, కందనూరు షరీఫ్, ఎద్దుల బండి షరీఫ్ పాల్గొన్నారు.

పట్టణంలోని 22, 5వ వార్డుల పరిధిలోని వెంకటసుబ్బయ్య కాలనీ, చౌడేశ్వరినగర్‌లో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోడలు విష్ణు ప్రియారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా శెట్టిపల్లె రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, వార్డు ఇన్‌చార్జి సొద్దల సురేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సుబ్బయ్య, విశ్వనాథ ఆచారి ఉన్నారు.

ప్రజల మనిషి.. మా తాతయ్య గెలిపించండి

చాపాడు: శాబ్దాలుగా మా తాతయ్య ప్రజా సేవ చేస్తున్నారు.. సార్వత్రిక ఎన్నికలలో మా తాతయ్య ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని గెలిపించాలని ఈయన మనుమడు శెట్టిపల్లె సాకేత్‌రెడ్డి కోరారు. మండలంలోని మొర్రాయిపల్లె, సోమాపురం, తూర్పు అనంతపురంలో గురువారం ప్రచారం చేశారు. సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, సుబ్బరామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం: మండలంలోని డి.నేలటూరులో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



చాపాడు: ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనుమడు సాకేత్‌రెడ్డి



మహిళకు నమూనా ఈవీఎం చూపుతూ ఓటు కోరుతున్న వైఎస్ సమతారెడ్డి



ఖాజీపేట : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న శెట్టిపల్లె అశోక్‌రెడ్డి



దువ్వూరు : కవితారెడ్డిని సన్మానిస్తున భాగ్యలక్ష్మి

జగనన్నతోనే జనరంజక పాలన

పెద్దముడియం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారానే జనరంజక పాలన సాధ్యమని మార్కెట్ యార్డు చైర్మన్ పి.వి.రమణారెడ్డి తెలిపారు. ఆయన వైఎస్సార్‌సీపీ నాయకుడు డాక్టర్ అగస్ట్యస్ రాజుతో కలిసి గురువారం పెద్దపసుపుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పద్మనాభరెడ్డి, సర్వేష్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, భీమిరెడ్డి చెన్నారెడ్డి, ఆలీబాబా, విశ్వనాథరెడ్డి, టి.రఘునాథరెడ్డి, అహ్మద్‌బాషా, రాఘవరెడ్డి, పోచిరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ గెలిస్తే పథకాలు కొనసాగింపు

జమ్మలమడుగు : పట్టణంలోని లక్ష్మీనగర్‌లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.